కాంగ్రెస్ ప్రజా సమస్యలు తీరుస్తుంది

- ప్రజాస్వామ్యబద్ధంగా సేవచేస్తా
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- స్టేజిపై సీటు కేటాయించలేదని గొడవ
- సమావేశం నుంచి వెళ్లిపోయిన ఎంపీటీసీలు, జెడ్పీటీసీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి,


వాగ్వాదం చేస్తున్న జెడ్పీటీసీ శేఖర్

మానకొండూర్‌రూరల్: ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు సేవచేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముద్దసాని సులోచన ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశం కొనసాగుతుండగా జెడ్పీటీసీ శేఖర్, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సర్పంచులు స్టేజిపై జెడ్పీటీసీకి సీటు ఎందుకు కేటాయించలేదని నిలదీశారు. ఆనవాయితీ, ప్రొటోకాల్ పద్ధతిలో సీటు కేటాయించాలని ఎంపీడీవో, ఎంపీపీ, ఎమ్మెల్యేతో గొడవకు దిగారు. జెడ్పీటీసికి సీటు కేటాయించాలని గవర్నమెంట్ జీఓ ఎక్కడా లేదని ఎమ్మెల్యే, అధికారులు, ఎంపీపీ జీఓ కాపీ చదివి వినిపించారు. అనంతరం జెడ్పీటీసి, ఎంపీటీసీలు సమావేశం నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో సర్పంచులు కిషన్, నల్ల వంశీధర్ రెడ్డి, బోల్ల వేణు గ్రామాల్లో విద్యుత్, మిషన్‌భగీరథ, పెండింగ్ బిల్లుల సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. గట్టుదుద్దెనపల్లిలో ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణలో భాగంగా భూములు, ఇండ్లు కోల్పోయిన బాధితులకు సవరించిన ఆర్బిటేషన్ ప్రకారం డబ్బులు చెల్లించేలా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందించాలని సర్పంచ్ సతీశ్‌రెడ్డి ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేళ్ల నియంతృత్వ పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించిందన్న సంతోషంలో ప్రజలు ఉన్నారని, కాంగ్రెస్, టీడీపీ పాలనలో జరగని భూకబ్జాలు బీఆర్ఎస్ పాలనలో జరిగాయని ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను తీరుస్తుందని, నాయకులు స్నేహపూరిత పాలనను ప్రజల దరికి చేరుస్తారని, సమస్యలతో వచ్చే ప్రజలకు కచ్చితంగా న్యాయం జరిగేలా అధికారులు పనులు చేయాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అర్హులందరికీ అందజేస్తామని హామీ ఇచ్చారు. జీపీల పెండింగ్ కరెంటు బిల్లులు చెల్లిస్తామని, జీపీలకు సోలార్ విద్యుత్‌ను అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను విడతల వారీగా పార్టీలకు అతీతంగా ఇప్పిస్తామన్నారు. సమస్యలుంటే నేరుగా తనవద్దకు రావాలని ఎల్లప్పుడు సేవచేయడానికి అందుబాటులో ఉంటానన్నారు. మండలంలోని కొంతమంది అధికారులు ఇప్పటివరకు నన్ను కలవలేదని, ఎమ్మెల్యేను కలవలేనంత పనులు చేస్తున్నారాని అధికారులకు చురకలంటించారు. అనంతరం పదవికాలం ముగుస్తున్న సర్పంచ్‌లను ఎమ్మెల్యే, ఎంపీపీ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ రాజేశ్వర్‌రావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు పది పరీక్షా ఫలితాలపై సమీక్ష

మానకొండూర్: చిగురుమామిడి మండలంలోని ప్రభుత్వ జెడ్పీపాఠశాలల హెచ్‌ఎంలు, చిన్నముల్కనూర్ ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు మంగళవారం హుస్నాబాద్‌లోని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించే సమీక్షా సమావేశానికి తరలి రావాలని చిగురుమామిడి ఎంఈఓ కె. శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం చిగురుమామిడిలో మాట్లాడారు. గతేడాది పది ఫలితాల వివరాలు, రాబోయే పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఎలాంటి విద్యాబోధన చేస్తున్నారో మంత్రి సమక్షంలో వివరించాలన్నారు.

నేడు ఇందుర్తిలో సివిల్ రైట్స్ డే

మానకొండూర్: చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించనున్నామని మండల తహసీల్దార్ ఈ. నరేందర్ తెలిపారు. సోమవారం విలేకర్లతో మాట్లాడారు. ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో గ్రామసభ నిర్వహిస్తామని, దళితుల సమస్యలపై ఆయా శాఖల అధికారులు పాల్గొని సమాధానాలు ఇస్తారని పేర్కొన్నారు.

క్లుప్తంగా

గాలన్న ప్రజా నాయకుడు

సైదాపూర్: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ భర్త గాలన్న ప్రజా నాయకుడని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం గాలన్న స్వగ్రామం వెంకటేశ్వర్లపల్లిలో సంతాపసభ నిర్వహించగా మంత్రి పొన్నం, మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బొమ్మా శ్రీరాంచక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు హాజరై గాలన్న సేవలను కొనియాడారు.

పీసీసీ కార్యదర్శిని పరామర్శించిన మంత్రి

చొప్పదండి: మండలంలోని కొలిమికుంటకు చెందిన పీసీసీ కార్యదర్శి సత్తు మల్లేశం తండ్రి నర్సయ్య ఇటీవల మృతిచెందారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, పులి ఆంజనేయులుగౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్‌గౌడ్, నిజానపురం చందు, పెద్ది రాజేందర్, మావురం రాములు, బొడిగె తిరుపతి, సత్తు శ్రీనివాస్, తదితరులున్నారు.

ప్రభుత్వ భూమిలో ఇంటినిర్మాణంపై ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న రవిచందర్‌రెడ్డి

జమ్మికుంట: పట్టణంలోని ఆరో వార్డు 688 సర్వే నంబర్ హౌజింగ్‌బోర్డు కాలనీ జిమ్ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని హౌజింగ్‌బోర్డు కాలనీ మాజీ వార్డు సభ్యుడు తూడి రవిచందర్‌రెడ్డి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఎనిమిది గుంటల స్థలం మున్సిపల్ కేటాయిస్తే ఆస్థలం పక్కనే నిర్మాణం చేస్తున్న గూడెపు వంశీకృష్ణ స్థలం ఆక్రమించుకొని దారి లేకుండా, లేవుట్ పత్రం లేదని, పర్మిషన్ ఉందంటూ నిర్మాణం చేస్తున్నాడు. మున్సిపల్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్ ఇచ్చిన విషయంపై వరంగల్ హౌజింగ్‌బోర్డు ఈఈతో విచారణ చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 16న ఫిర్యాదు చేశామని, ఆక్రమించుకున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని తెలిపాడు. లేదంటే నిరాహార దీక్ష చేస్తానని పేర్కొన్నారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ పరిధి సర్వేనంబర్ 792/అ లోని 2.13 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందని, భూమిని కాపాడాలని సర్పంచ్ కర్ర సత్యప్రసన్న సోమవారం ప్రజావాణిలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు.

భరతమాతకు పూజలు



రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట, వెంకట్రావుపల్లి గ్రామాలలో సోమవారం ధర్మజాగరణ సమితి ఆధర్యంలో భరతమాత చిత్రపటానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మజాగరణ సమన్వయ కర్త పాకాల రాములుగౌడ్, పూసల రాజయ్య, బత్తుల లచ్చన్న, లంక నర్సింగం, వైకుంఠం, , అశోక్ పలువురు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద టౌన్ సీఐ బార్పటి రమేష్ ఆదేశాల మేరకు పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేశారు. ఈసందర్భంగా నంబర్‌ప్లేట్, లైసెన్స్ లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇద్దరిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేశామని, 25 వాహనాదారులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజేశ్, పోలీసులు పాల్గొన్నారు.

'దళితబంధు' కొనసాగించాలి

శంకరపట్నం: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని దళిత సంఘం శంకరపట్నం మండల నాయకుడు భిక్షపతి సోమవారం పత్రికా ప్రకటనలో కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా ఎక్కువ డబ్బులు కేటాయిస్తామని ప్రకటించిన నాయకులు పథకం డబ్బులను మంజూరు చేయాలని పేర్కొన్నారు.

ఆలయానికి విరాళం

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు, శ్రీవారి కల్యాణం, శాశ్వత సభ్యత్వం కోసం గ్రామానికే చెందిన గొట్టిముక్కల తిరుపత్‌రెడ్డి–శంకరమ్మ దంపతుల కుటుంబ సభ్యులు రూ.2.15 లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ సోమవారం వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వెంకటర్‌రెడ్డి, సాయి గణేశ్, తేజస్విని, రజిత, మాడ మధుకర్‌రెడ్డి, ప్రత్యూష ఉన్నారు.

'నారాయణపూర్'కు నీరు విడుదల చేయాలి

గంగాధర: చొప్పదండి నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించడానికి వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలని ఎంపీ బండి సంజయ్‌కుమార్ కోరారు. సోమవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సాగునీరు అందక పంటపొలాలు ఎండిపోతున్నాయని నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నా జాప్యం చేస్తున్నారని విమర్శించారు. నీటి విడుదలపై కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. నీటి సమస్యపై రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన చేసే అవకాశం ఇవ్వకుండా అధికారులు జాప్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎల్లంపల్లి నీటిని నారాయణపూర్‌కు పంపింగ్ చేయాలన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు పెర్క మల్లారెడ్డి

పార్టీలో క్రమశిక్షణకు మారుపేరుగా పెర్క మల్లారెడ్డి ఉండే వాడని బీజేపీ జాతీయ కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం మండలంలోని మధురానగర్ చౌరస్తాలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. సోమవారం విజేతలకు ట్రోఫీలతో పాటు నగదు అందజేశారు. టోర్నీలో 64 జట్లు పాల్గొనగా విన్నర్ చింతకుంట జట్టుకు రూ.30వేల నగదు, రన్నర్ గంగాధర జట్టుకు రూ.20వేల నగదు, బహుమతులు అందజేసినట్లు నిర్వాహకుడు పెర్క శ్రావణ్ పేర్కొన్నారు.



విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న ఎంపీ

నియామకం



హుజూరాబాద్: తెలంగాణ చేనేత ఐక్య వేదిక హుజూరాబాద్ నియోజవర్గ అధ్యక్షుడిగా మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుడికాల సాయిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా సాయి మాట్లాడుతూ... పద్మశాలీ కులస్తుల శ్రేయస్సు, చేనేత కార్మికుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ చేనేత ఐక్య వేదిక కమిటీలు, ప్రచార కార్యదర్శి జడల చిరంజీవి సహకారంతో రూపకల్పన చేయనున్నామని తెలిపారు.

డ్రాగన్ ఫ్రూట్ సాగు పరిశీలన

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్ గ్రామంలో రైతు కళ్లెం ముత్యంరెడ్డి సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్‌ను సోమవారం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. నూతన విధానంలో పంటలను సాగు చేయాలనే ఆలోచనతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్నట్లు రైతు అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం గ్రామంలో బత్తాయి, మామిడి తోటలను పరిశీలించారు. అలాగే జంగపల్లి గ్రామంలో కర్ర శ్రీకాంత్‌రెడ్డిఅనూష దంపతులు సాగు చేస్తున్న బంతి, చామంతి, ఇతర పూల తోటలను సందర్శించారు. వీటి చుట్టూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో నాటిని కొబ్బరి మొక్కలను పరిశీలించారు. వినూత్న పద్ధతిలో ఇతరులకు ఆదర్శంగా పంటలను సాగు చేస్తున్న రైతులు ముత్యంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిఅనూషను అధికారులు అభినందించారు. గుండ్లపల్లిలో జామతోటను సైతం సందర్శించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ శ్రీలతరెడ్డి, అడిషనల్ డీఆర్‌డీఏ సంధ్యారాణి, ఎంపీడీవో స్వాతి, ఎంపీవో నర్సింహారెడ్డి, ఏపీవో స్వాతి, ఈసీ రమేశ్, టీఏ సంపత్, గ్రామ కార్యదర్శి శరత్, రైతులు పాల్గొన్నారు.


పంటను పరిశీలిస్తున్న ప్రఫుల్ దేశాయ్

'అసమర్థ పాలనకు గుణపాఠం చెప్పారు'


గన్నేరువరం: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు


తిమ్మాపూర్: మాట్లాడుతున్న రమణారెడ్డి

గన్నేరువరం: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మీరేందుకు ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, నాయకులు దుడ్డు మల్లేశం, న్యాత జీవన్ ప్రశ్నించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. మీ చేష్టలతో కళాకారులు, నాయకులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శిస్తే బాగుండదని హెచ్చరించారు. స్కామ్‌లతో నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించిన ఘనత రసమయిదేనని విమర్శించారు. మైలారంలో మహిళా సర్పంచ్ దుడ్డు రేణుక అభివృద్ధి పనులు చేపట్టకుండా ఎన్ని కుట్రలు చేసినా అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి ఘనత మహిళ సర్పంచ్‌దేనని అన్నారు. మండలంలో ఒక్క ప్రభుత్వ కార్యాలయానికి సొంత భవనం నిర్మించారా, గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు ఎందుకు నిర్మించలేదని మండిపడ్డారు. మీ అసమర్థ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించమని అన్నారు. సమావేశంలో సర్పంచులు నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవీందర్, చంద్రారెడ్డి, మల్లేశం, తిరుపతి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రసమయి' ఖబడ్దార్

తిమ్మాపూర్: 'రసమయి కబడ్దార్.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను విమర్శించినా, నిరాధార ఆరోపణలు చేసిన ఊరుకోబోమని' కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ నాయకులు హెచ్చరించారు. గన్నేరువరంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి, ఆయన సతీమణి డా. అనురాధపై మాజీ ఎమ్మెల్యే రసమయి చేసిన విమర్శలను ఖండించారు. ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. మానకొండూర్ ఓటర్లు గుణపాఠం చెప్పిన రసమయికి బుద్ధి రాలేదని, నీచ రాజకీయాలు చేసేది బీఆర్ఎస్ నాయకులేనని విమర్శించారు. కవ్వంపల్లికి మద్దతుగా ఆయన సతీమణి ప్రచారం చేస్తే తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ఎంతోమంది దళితులు పోరాటం చేస్తే న్యాయం చేయలేదని రసమయిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా మండలాల అధ్యక్షులు, రవీంద్రాచారి, ఉపేందర్ రెడ్డి, రాఘవ రెడ్డి, బసవయ్య, రత్నాకర్ రెడ్డి, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, కోటి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వినయ్, దామోదర్, అంజయ్య, లక్ష్మారెడ్డి, అనిల్, జిల్లా అధికార ప్రతినిధులు సంపత్, రాజేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవి, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, శ్రీధర్, సతీష్, రాజు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గం


ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి

చొప్పదండి: చొప్పదండి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గం ఎన్నికలు సోమవారం జిల్లా కోఆపరేటివ్ సొసైటీ రిజిస్ట్రార్ డి.రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా పిట్టల వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా చీకట్ల వీరయ్య, కార్యదర్శిగా పిట్టల రాజ్‌కుమార్, డైరెక్టర్లుగా నూనె చందు, పిట్టల నర్సయ్య, రాజయ్య, చిల్ల కనకయ్య, సంతోశ్‌కుమార్, గణవేని రాములు ఎన్నికయ్యారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న చిన్ననాటి మిత్రులు

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గొట్టిముక్కల శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను చిన్ననాటి మిత్రులు సోమవారం పరామర్శించి రూ.20, 600 అందజేశారు. తిమ్మాపూర్ మండలం నేదునూర్ ప్రాథమికోన్నత పాఠశాల 1981–82 ఏడో తరగతి విద్యార్థులు, గురువులు కుటుంబానికి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు హన్మంతరెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

వీణవంక: వీణవంక మండల పాత్రికేయుడు పత్తి కొండాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన ట్యూరిటో, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయానందన్‌రెడ్డి చేయూత అందించారు. వైద్య ఖర్చుల కోసం అనుచరుల ద్వారా రూ.10వేలు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, కోఆప్షన్ సభ్యులు హమీద్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి, దాసారపు లోకేశ్, తాళ్లపల్లి కుమారస్వామి, తోట్ల రాకేశ్, చిన్నాల శ్రీకాంత్, నాగేందర్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లి గ్రామానికి చెందిన యువకుడు గంట్ల చెన్నకేశవరెడ్డి లండన్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. వెంట బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ గంట్ల మాదవరెడ్డి తండ్రి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

బాలల పరిరక్షణ కమిటీ శిక్షణ సమావేశం

జమ్మికుంట: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తహసీల్దార్ రజని అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా సంక్షేమశాఖ, సమగ్ర బాలల అభివృద్ధి విభాగం , హుజూరాబాద్ సీడీపీవో భాగ్యలక్ష్మి అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ, చట్టాలు, బాలకార్మిక, బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భ్రూణహత్యల నిర్మూలన, విద్యాహక్కుతోపాటు వివిధ చట్టలపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులకు అవగాహన ఉండాలన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లల సమస్యలను కమిటీ దృష్టికి, డయల్ 100, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, ఎస్ఐ రాజేశ్, ఎంఈవో శ్రీనివాస్, బాలల పరిరక్షణ అధికారి రమేశ్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సూపర్‌వైజర్ దూడం కుమారస్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శిరిష, పద్మ, ఏపీఎం శ్రీనివాస్, మండల వైద్యాధికారి కుడిసియా, అధి కారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ఉన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ రజని

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


హుజూరాబాద్: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

హుజూరాబాద్: చెంజర్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పాఠశాలల క్రీడా సమైఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో కరీంనగర్ జోన్ స్థాయి (కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి) అండల్ 14, 17, 19 విభాగంలో టగ్ ఆఫ్ వార్ బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహించగా హుజూరాబాద్ (వీణవంక)కు చెందిన మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ నరేశ్ సోమవారం తెలిపారు.

ఆంగ్లంలో స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు ...

పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని 8,9 తరగతి విద్యార్థులకు సోమవారం స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంఈఓ వెంకటనర్సింహారెడ్డి సందర్శించారు. పోటీల్లో చెల్పూర్, సింగాపూర్ పాఠశాల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సమ్మిరెడ్డి, ప్రోగ్రాం కన్వీనర్ రాజిరెడ్డి, టీచర్లు తిరుపతిరెడ్డి, పవన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

మానకొండూర్: చిగురుమామిడి ప్రభుత్వ జెడ్పీ పాఠశాల ఆవరణలో సోమవారం మండల స్థాయి ఇంగ్లిష్ పదజాలాభివృద్ధి (స్పెల్‌బీ)పోటీలు నిర్వహించారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్ల అసోసియేషన్ మానకొండూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల్లోని ఎనిమిది నుంచి పదో తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ప్రతి జెడ్పీపాఠశాల, అదేవిధంగా ఆదర్శపాఠశాల, కేజీబీవీల నుంచి ఒక్కో విద్యార్థి, అదేవిధంగా స్కిట్ (డ్రామా) పోటీలకు సైతం ఐదుగురు చొప్పున పాల్గొన్నారు. పోటీల్లో రాణించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు వీరు అర్హత సాధించినట్లు మండల విద్యాధికారి కె. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇంగ్లిష్ పదజాలాబివృద్ధికి జెడ్పీపాఠశాలల కేటగిరి నుంచి రామంచ జెడ్పీపాఠశాల వి. విష్ణువర్ధన్‌రెడ్డి, స్కిట్‌కు జెడ్పీహెచ్‌ఎస్ బొమ్మనపల్లి విద్యార్థులు మామిడి సాత్విక, అక్షయ, దేశిని అనుశ్రీ, సమన్విత, హర్షిత ఎంపికయ్యారు. ఎనిమిదో తరగతి చదువుతున్న వీరు ప్రథమస్థానంలో నిలిచారని తెలిపారు. అదేవిధంగా స్పెల్‌బీలో మోడల్ స్కూల్ కు చెందిన అశ్వంత రెడ్డి, స్కిట్‌లో కేజీవీబీ విద్యార్థినులు ప్రథమస్థానం కైవసంచేసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఇళ్ల నిర్మాణాలు అడ్డుకుంటే ఉద్యమిస్తాం


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

జమ్మికుంట: మండలంలోని సైదాబాద్ గ్రామం సర్వే నెంబర్ 234లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేసి నిర్మాణాలు చేపట్టొద్దని, కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, నిర్మాణాలు అడ్డుకుంటే ఉద్యమిస్తామని సీపీఎం జోన్ కమిటీ సభ్యుడు కొప్పుల శంకర్ అన్నారు. సోమవారం ఇళ్ల స్థలాల వద్ద మాట్లాడారు. ఏళ్లుగా పేదలు ఆశగా ఎదురుచూశారని, ఎన్నికల ముందు లబ్ధిపొందాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారని, నిర్మాణాలు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పేదలకు న్యాయం చేయాలని, లేదంటే పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యుడు దండిగారు సతీష్, సీపీఎం శాఖ కార్యదర్శి దాసరి మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి


సెంటర్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్

మానకొండూర్‌రూరల్: ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించే కేంద్రాన్ని నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాయలంలో ఈవీఎం సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రంలో డీటీ ఎంఏ నవాజ్, ఎలక్షన్ డీటీ రాకేశ్, ఆర్ఐలు జయలక్ష్మి, కిరణ్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

జాతరకు ఏర్పాట్లు


వన దేవతలను దర్శించుకుంటున్న రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కేశవపూర్‌లో శ్రీసమ్మక్క, సారలమ్మ జాతర పురస్కరించుకొని భక్తుల కోసం వివిధ రకాల పనులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు సోమవారం ప్రారంభించారు. జాతర ప్రాంతంలోని పరిసరాలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బోల్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

కరీంనగర్‌క్రైం: శాతవాహన విశ్వవిద్యాలయంలో 2021 ఆగస్టు 18న పేపర్ లీకేజీకి పాల్పడిన దోషులపై క్రిమినల్ చర్యలు నమోదు చేయాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిశెట్టి రాజేశ్‌గౌడ్ సోమవారం పోలీసు కమిషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. లీకేజీపై ఎస్‌యూ వీసీ ప్రొఫెసర్ ఎస్. మల్లేశ్ కేసులు నమోదు చేశామని, ఫోర్‌మెన్ కమిటీ వేశామని ఎంతటి వారినైనా వదిలిపెట్టమని దోషులను శిక్షస్తామని చెప్పినప్పటికీ దోషులను బహిర్గతం చేయలేదన్నారు. చర్యలకు ముందుకు పోకుండా అప్పటి ప్రభుత్వ పెద్దలతో నీరుగార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో జరుగుతున్న అనేక అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని కోరారు. దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.